ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
1
వరంగల్ ఉమ్మడి జిల్లా
గురువారం 2 అక్టోబరు 2025

దసరా వచ్చిందయ్యా...

- ఇంటింటా విందు వినోదాల సందడి
- ఆలయాల్లో శమీ పూజలు
- పలుచోట్ల రావణవధకు ఏర్పాట్లు పూర్తి
- పల్లెపట్నాల్లో పండుగ కోలాహలం



హనుమకొండ కల్చరల్ / వరంగల్ కల్చరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతీ యేటా ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో దశమి తిథితో జరుపుకునే అతి పెద్ద హిందువుల పర్వం దసరా పండగను గురువారం జరుపుకునేందుకు ప్రజాలంతా సన్నద్ధమయ్యారు. పాండ్యమి మొదలుకొని అష్టమి వరకున్న పది రోజులు వైభవంగా శరన్నవరాత్రులు జరుపుకుని వివిధ అలంకారాల్లో అమ్మవారిని పూజించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అన్నట్లుగా చెడుపై మంచి సాధించిన విజయానికి నాందిగా దసరా పేరిట విజయదశమి పర్వాన్ని వైభవంగా జరుపుకోవడం ప్రతీ యేటా ఆనవాయితీగా వస్తోంది. పర్వదిన వేళ పొద్దున్నే లేచి తలంటు పోసుకొని నూతన వస్త్రాలను ధరించి ఇష్టదైవాలను పూజించిన అనంతరం పిండి వంటలు చేసుకొని మందు, విందుతో ఇంటిల్లిపాది ఉల్లాసంగా గడపడమే ఈ పర్వదిన ప్రత్యేకం. దీనికితోడు సాయంత్రం వేళ ఆలయాలను సందర్శించి జమ్మి చెట్టుకు

మిగతా 2వ పేజీలో...













మహిషాసుర మర్దినిగా భద్రకాళి

అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

భక్తులతో కిటకిటలాడిన దేవాలయం



మహిషాసుర మర్దిని అలంకరణలో భద్రకాళి అమ్మవారు

2

విజయదశమి శుభాకాంక్షలు

అవగాహనతోనే

'ఆర్థరైటిస్'కు చెక్

- వ్యాధిని నిర్లక్ష్యం చెయ్యొద్దు
- సకాలంలో వైద్యంతో కీళ్ళనొప్పులు మాయం

ఆర్థరైటిస్ పై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరము అక్టోబర్ నెలలో ఆర్థరైటిస్ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది.

- రుమటాయిడ్ ఆర్థరైటిస్
- ఎస్.ఎల్.ఈ
- సోరియాటిక్ ఆర్థరైటిస్
- వాసుక్యులైటిస్
- యాంకిలోసిస్ స్పాండిలైటిస్

రూమటాయిడ్ లేక అర్థరైటిస్ సమస్యలు గుర్తించలేకపోవడం వలనే ఇబ్బందులు వస్తుంటాయి. అయితే మనకు సాధారణంగా వచ్చే సందేహాలు రూమటాయిడ్ సమస్యలను ఇతర ఇతర సమస్యలు ముఖ్యంగా ఆర్థపెడిక్ (ఎముకల సంబంధిత) లేదా న్యూరో సమస్యలు (నరాల) లోని వ్యాత్యాసాల్ని గుర్తించలేక పోవడమే కారణం.

రూమటాయిడ్ వ్యాధలను గుర్తించడం ఎలా ?

* తెల్లవారుజామున కీళ్ళు బిగుసుకు పోవడం (Joint Stiffness) ఇది అరగంట కంటె ఎక్కువగా ఉండడం. యాంటీ బయోటిక్స్ వాడినప్పటికి కూడా తరచుగా జ్వరాలు రావటం, రక్త కణాలు తగ్గడం.
* 45 సం॥ లోబడిన వారికి ప్రతి రోజు నడుము నొప్పితో రావడం. ఈ నడుం నొప్పి ఉదయం నిద్రలేచెటప్పుడు ఎక్కువగా ఉండడం. మరియు 6 నెలలు దాటిన కూడా తగ్గకపోవడం.
* యూరిక్‌యాసిడ్ ఎక్కువగా ఉన్నవారిలో మరియు సోరియాసిస్ అను చర్మ వ్యాధి ఉన్న వారిలో కీళ్ళు లేక కండరాల నొప్పి వచ్చినట్లయితె అది అర్థరైటీస్ అయి ఉండవచ్చు.

రూమటాయిడ్ నొప్పులకు మరియు అర్థరైటీస్ నొప్పులకు తేడా ఏంటి ?

* శరీరానికి విశ్రాంతి (Rest) ఇచ్చినట్లయితే రూమటాయిడ్ నొప్పులు పెరిగే అవకాశం ఉంటది. కాని ఆర్థో లేక న్యూరో సంబంధిత నొప్పులు విశ్రాంతి ద్వార మెరుగు బడే అవకాశం ఉంటుంది.

రూమటాయిడ్ అర్థరైటీస్ వృద్ధులలోనే ఎక్కువగా వస్తుందా ?

* అర్థొరైటీస్ వయస్సుతో సంబంధ లేకుండా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఎవ్వరికైనా రావచ్చు.

మోకాళ్ళ సమస్యలకు అపరేషన్ తప్పనిసరా ?

* కీళ్ళ మధ్య గుజ్జు తగ్గడం (Synovial Fluid) వస్తుంది. స్టేజిని బట్టి సంబంధిత మందులు, వ్యాయామం, ఫిజియోథెరపి ద్వారా అరుగుదలను నియంతించ వచ్చు మరియు అరుగుదల కారణాలు శోధించి నట్లయితే వీటిని అపరేషన్ వరకు వెళ్ళకుండా అపవచ్చు.

Advt.

డా. రాజేశ్వర్ రెడ్డి గూడ,
యం.డి.,
కన్సల్టెంట్ రుమటాలజిస్ట్,
మేధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.
Cell: 7799788066







మహిషాసుర మర్దినిగా భద్రకాళి



అమ్మవారి సన్నిధిలో పూర్ణాహుతిలో పాల్గొన్న హైకోర్టు జడ్జి నందికొండ నర్సింగరావు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ కల్చరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చారిత్రక భద్రకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవం గా కొనసాగుతున్నాయి. బుధవారం రోజున అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 4 గంటల కు నిత్య పూజల అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించి పూజ లు చేశారు. అనంతరం శరభ వాహనంపై, సాయంత్రం పుష్పరథంపై ఉత్సవమూర్తిని ఊరేగించారు. ఈ సందర్భంగా యాగశాలలో జరిగిన ప్రత్యేక హోమంలో హైకోర్టు జడ్జి నందికొండ నర్సింగరావు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు పాల్గొని హోమం అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించారు. వారితో పాటు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దర్శించుకున్నారు. బుధవారం అమ్మవారి దేవాలయానికి వీఐపీల తాకిడి పెరిగింది. పక్క జిల్లాలనుంచి అధికారులు అమ్మవారి దర్శనానికి తరలి వచ్చి దర్శించుకున్నారు.

ప్రత్యేక రోప్ పార్టీ ఏర్పాటు చేయాలి..

విజయదశమి, దసరా పండుగ సందర్భంగా గురువారం వేలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో పైరవీలకు తావీయకుండా సామాన్య భక్తులకు ధర్మ దర్శనానికి ప్రాధాన్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు. సిబ్బంది సేవ అంటూ యువకులు గర్భాలయంలో ఉండి నెట్టి వేయడం లాంటి సంఘటనలతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్యూలైన్ల ద్వారా భక్తులు దర్శించుకునే విధంగా ప్రత్యేక రోప్ పార్టీ ఏర్పాటు చేయాలని, వీఐపీ లైన్లు, వికలాంగుల లైన్లు, మీడియా లైన్, భక్తుల ధర్మదర్శనం, ప్రత్యేక టికెట్ దర్శనం లైన్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

భక్తుల కిటకిట

బుధవారం వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనార్థం తరలి వచ్చారు. ప్రత్యేక క్యూలైన్ల ద్వారా ధర్మదర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం టికెట్లతో దర్శించుకున్నారు. వీఐపీల తాకిడి పెరగడంతో ముందు గేటు నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయంలో రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా కొందరు ప్రైవేటు అర్చకులు ముందు ద్వారం గుండా భక్తులను తీసుకెళ్లడంతో క్యూలైన్లలో వేచి యున్న భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దసరా వచ్చిందయ్యా..

(1వ పేజీ తరువాయి)

పూజ చేయడం, పాలపిట్టను దర్శించుకోవడం ఈ పర్వదిన వేళ విశిష్టమైందని శాస్త్రాలు చెప్పిన క్రమంలో ప్రజలంతా వీటిని ఆచరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ పర్వదిన జోరు హోరు స్పష్టంగా కనపడుతుంది. ఈ సారి దసరా పర్వం గురువారంతోపాటు జాతిపిత మహాత్మా గాంధీ అయిన అక్టోబరు 2 కలిసి రావడంతో గురువారం రోజు మటన్ షాపులు దసరా వేళ మద్యపాన ప్రియులకు ఇష్టమైన వైన్ షాపులకు కూడా సెలవు కావడంతో ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ క్రమంలో బుధవారమే నగరంలోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మద్యం షాపులు కిటకిటలాడాయి. గురువారం ఉదయం తెల్లవారుజాము 4 గంటలలోపే మటన్ అందించనున్నట్లు హనుమకొండ మటన్ మర్చంట్ అసోసియేషన్ వినియోగదారులకు ప్రకటన చేయడం గమనార్హం.

విజయదశమి వేళ

మహాభారత ఇతిహాసమున పాండవులు అజ్ఞాత సమయంలో విరాట్‌నగర పొలిమేరల్లో ఉన్న శమివృక్షం (జమ్మిచెట్టు)పై ఆయుధాలను భద్రపరిచారని, ఉత్తర గోగ్రహణ వేళ అర్జునుడు ఆ ధనుర్భాణాలను తీసుకొని కౌరవులపై పోరాడి గోవులను తిరిగి సంగ్రహించి విజయం పొందారని అందుకే విజయోత్సహంగా దసరా జరుపుకుంటున్నామన్నది ఒక ప్రతితీ. దీంతోపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న దశకంఠుడైన రావణసూరిని మహిషాసుర మర్ధిని రూపంలో ఉన్న అమ్మవారు సంహరించిన వేళ చెడుపై మంచి సాధించిన గుర్తుగా దుషటని పీడ విరగడైందంటూ ఆనందంగా జరుపుకునే పర్వమే ఈ విజయదశమి అన్న నానుడి కూడా ప్రజల్లో ఉంది.

విజయ దశమి శుభాకాంక్షలు...
ప్రొ: సంగిశెట్టి రంజిత్ S/o. చంద్రమౌళి (ముగిశెట్టి)
Cell : 9177917718, 9177917790
సాయిశ్రీ జువెల్లర్స్
వెండి, బంగారు నగల వ్యాపారం 91.6 KDM
న్యూ A.G. కాంప్లెక్స్, R.N.T. రోడ్, చౌరస్తా వరంగల్ - 506 002.
మా వద్ద ఆర్డరుపై వెండి, బంగారు ఆభరణములు 91.6 KDM (BIS హాల్‌మార్క్) తో గ్యారంటీగా తయారుచేసి ఇవ్వబడును.

ఆంధ్రజ్యోతి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సద్దుల బతుకమ్మ, దసరా, శుభాకాంక్షలు
నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ Centre for Advanced Urology
Dr. Raghavendra Pradeep డా. రాఘవేంద్ర ప్రదీప్ M.S, M.Ch. (Urology), DMAS FMAS (Gold Medalist)
2వ అంతస్తు, పద్దరంగారావు కాంప్లెక్స్, విశ్వాస్ హాస్పిటల్ ప్రక్కన, హన్మకొండ.
Ph: 7901489723/724/725/726
50 సం.ల వయస్సు పై బడిన వారికి ఉచితముగా O.P.
HAPPY PATIENTS NO
మాత్రిక సంతాన సాఫల్య కేంద్రము (IVF & ICSI Centre)
డా. శ్రేయ గౌని MS (Obstetrics & Gynaecology), Diploma in Reproductive Medicine & Embryology (Germany), Masters in Reproductive Medicine (UK), Fellowship in Minimal Access Surgery (FMAS), Fellowship in IVF (Gold Medalist)
2500+ విజయవంతమైన డెలివరీలు | 70% సక్సెస్ రేట్ | 20% తగ్గింపు IVF ట్రీట్‌మెంట్ పై
CLASS 10,000 MODULAR LAB & LASER ASSISTED HATCHING TECHNOLOGY NOW IN WARANGAL
డోర్ నెం. 1-8-143, రిలయన్స్ స్మార్ట్ ప్రక్కన, బాలసముద్రం, హన్మకొండ. ఫోన్: 6302587377, 7901489723, 7901489724, 7901489725, 7901489726

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
గార్డియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
వెంటిలేటర్ సౌకర్యం కలదు * ట్రామా సెంటర్
సిటీ స్కానింగ్ సౌకర్యం కలదు
తల గాయాలకు 24 గం॥ల వైద్య సౌకర్యం కలదు
ఆరోగ్యశ్రీ భీమా పథకం సౌకర్యం కలదు
అన్ని రకాల ఇన్సూరెన్స్ కార్డు సదుపాయం కలదు
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు EHS మరియు అన్నిరకముల వ్యాధులకు రీ-ఇంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24x7 అత్యవసర వైద్య సేవలు
NABH
ములుగు 'X' రోడ్, Opp: L.B కాలేజ్, వరంగల్. Ph: 0870-2433394, 2429599, Cell: 8008802292

ఆంధ్రజ్యోతికి 23 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
DOLPHIN CHILDREN'S HOSPITAL Your Trust Our Care
విజయదశమి శుభాకాంక్షలు..
24/7 Emergency Services
DOLPHIN CHILDREN'S HOSPITAL Tertiary Care Centre for Newborns & Children
న్యూ డాల్ఫిన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ 50 పడకలు. ప్రత్యేకమైన పీడియాట్రిక్ హాస్పిటల్
అత్యాధునిక NICU, PICU అత్యంత అధునాతనమైన HFO వెంటిలేటర్ డెడికేటెడ్ ఇన్-హౌస్
పీడియాట్రిక్ షియన్స్ టీమ్ & నవజాత శిశువులయు మరియుపిల్లల శస్త్ర చికిత్సలకు ఆపరేషన్ థియేటర్, ప్రత్యేక గదులు జనరల్ వార్డ్, అంబులెన్స్ కలవు.
24/7 నియోనాటల్ & పీడియాట్రిక్ న్యూరాలజీ ఎండోక్రినాలజీ, కార్డియాలజీ మరియు ఇతర పీడియాట్రి, కో సూపర్ స్పెషాలిటీ సేవలు కూడా అందుబాటులో కలవు
న్యూ డాల్ఫిన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ హన్మకొండ.
CELL 6309172007

మా విలువైన కస్టమర్లకు మరియు మితుల్రకు, శ్రేయోభిలాషులకు
విజయదశమి శుభాకాంక్షలు
L. Arunraj L. Laddu Raj
vennala constructions
L. Raju + 91-9849 061170
Nirup Nagar, Hanamkonda, Warangal-506 015

గ్రేడుల్లోనైనా... ప్లేస్‌మెంట్స్‌లోనైనా ఎవర్‌గ్రీన్
"కనిష్క మహిళా డిగ్రీ & పి.జి. కాలేజ్"
13 Years Excellence
KU RANKS 1 95% 2 94%
62 Campus Placement 2023-2024
OUR PLACEMENTS Total 303 Students Selected in CAMPUS PLACEMENTS
COURSES OFFERED
M.Sc. (Computer Science) | M.Com. (CA)
DOST-ONLINE లో మా కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వగలరు
HOSTEL FACILITY AVAILABLE
ADMISSIONS ARE IN PROGRESS
100% Placements
kanishkawc512@gmail.com
కనిష్క మహిళా డిగ్రీ & పి.జి. కాలేజ్ భీమారం, హన్మకొండ
Contact for Admissions 9160036454 9063498666

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
విజయ దశమి పర్వదిన శుభాకాంక్షలు
కిడ్నీ, ప్రోస్టేట్ & మూత్ర సమస్యలకు ఆరోగ్య శ్రీ తో....
ఓపి (Consultation), X-RAY, స్కానింగ్ (USG), లేజర్ శస్త్ర చికిత్స – ఉచితం
CT SCAN 3500/- 2000/-
అన్ని ఇన్సూరెన్స్ & ప్రభుత్వ ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
Dr. BYRAM RANADHEER M.S., FMAS., M.Ch UROLOGY, Senior Urologist, Andrologist, Assistant Professor (K.M.C. Warangal)
బైరం హాస్పిటల్
7093 726 867, 7093 847 967
పోస్టాఫీస్ ఎదురుగా, రాగన్న దర్వాజ, హనుమకొండ

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
www.warangaldccb.in E-mail: ceo_wgl@wgldccb.org స్థాపితం: 1917 ఫోన్: 0870-2577189 టోల్ ఫ్రీ నం: 18004255432
DCC BANK Warangal Dist. Co-Op. Central Bank Subedari, HANAMKONDA - 506 001. GSTIN : 36AABTT3137G1ZK
డిసిసి బ్యాంక్ వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సుబేదారి, హన్మకొండ - 506 001.
పాలకవర్గ కృషితో రూ. 2400 కోట్ల టర్నోవర్ చేరువలో ఉందని తెలుపుటకు మరియు నాబార్డ్ వారిచే బ్యాంక్ "A" రేటింగ్ పొందినదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. మా బ్యాంకులో గల ప్రత్యేక డిపాజిట్లు
అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 డిపాజిట్ పథకం 555 రోజులు 8.40%
ఈ పథకం 02-05-2025 నుండి ప్రారంభం
నెలవారీ, త్రైమాసిక, అర్ధ వార్షిక వడ్డీ సౌకర్యం.
ఇతర బ్యాంకుల కంటే ప్రత్యేక వడ్డీ రేపటి భవిష్యత్తుకు నేడే పొదుపు చేయండి
శ్రీ మార్నేని రవీందర్ రావు గారు DCCB ఛైర్మన్, (వరంగల్) తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ (TSCAB)
CEO, DCC Bank
భద్రకాళి డిపాజిట్ పథకం 365 రోజులు 8.00%
నెలవారీ, త్రైమాసిక, అర్ధ వార్షిక వడ్డీ సౌకర్యం.
ఇతర బ్యాంకుల కంటే ప్రత్యేక వడ్డీ రేపటి భవిష్యత్తుకు నేడే పొదుపు చేయండి
ఇతర డిపాజిట్లు - వడ్డీరేట్ల వివరములు

వివరములు	వడ్డీ రేట్లు	సీనియర్ సిటిజన్స్
1) సేవింగ్స్ డిపాజిట్లపై	3.00 %	3.00 %
2) ఫిక్స్‌డ్ డిపాజిట్లపై		
7 రోజుల నుండి 90 రోజుల వరకు	5.50%	6.00%
91 రోజుల నుండి 180 రోజుల వరకు	5.70%	6.20%
181 రోజుల నుండి 1 సం॥ వరకు	6.00%	6.50%
1 సం॥ పైబడి నుండి 3 సం॥ల వరకు	7.50%	8.00%
3 సం॥ పైబడి నుండి 10 సం॥ల వరకు	7.25%	7.75%

MAHALAXMI DEPOSIT SCHEME Secure and High Returns 6.50% 180 Days
7% for Senior Citizens in Just 180 Days
Limited Period - 08th August 2025 to March 31st 2026
15 లక్షలు మరియు పైబడిన పెద్ద మొత్తం డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేటు సదుపాయము కలదు.
లాకర్స్, గోల్డ్‌లోన్ & వ్యాపారస్తులకు డిపాజిట్లు చూచి కత్తుతో బ్యాంకు గ్యారంటీ సౌకర్యం కలదు.
COOPERATIVES BUILD A BETTER WORLD - INVEST SMART - GROW FASTER
బాల వికాస ఆర్.డి. స్కీం
1 సం. నుండి 10 సం.ల పిల్లలకు మాత్రమే
వడ్డీ రేటు 7.50%
ఈ పథకం 31-12-2025 వరకు మాత్రమే
బంగారు ఆభరణాలపై ఋణ సదుపాయం కలదు. అత్యధికంగా గ్రాముకు రూ. 7100/- ఇవ్వబడును.
మా ఖాతాదారులకు, వాటాదారులకు, శ్రేయోభిలాషులకు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు, అధికారులకు, మిత్రులకు
దసరా & దీపావళి శుభాకాంక్షలు



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
గురువారం 2 అక్టోబరు 2025





స్థానిక ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడాలి

మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్

గార్ల, అక్టోబరు1 (ఆంధ్రజ్యోతి) : కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ అన్నారు. బుధవారం గార్ల బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించి, అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ ఒక్కరు కష్టపడి పనిచేయాన్నారు. హామీలు అమలు చేయలేని కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఖదీర్‌బాబా, శీలంశెట్టి రమేష్, బుడిగె మురళి, మీగడ శ్రీనివాస్ పాల్గొన్నారు.



దసరాకు వేళాయే..

నేడే విజయదశమి పర్వదినం

- ఆయుధ, జమ్మిపూజలు, పాలపిట్ట దర్శనం
- చెడుపై మంచి గెలవడమే పండుగ విశిష్టత
- మానుకోటలో రావణవధకు ఏర్పాట్లు పూర్తి



మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : తెలుగు ప్రజలు జరుపుకునే పండుగల్లో అతిపెద్ద పండుగ దసరా. ముఖ్యంగా తెలంగాణ ప్రజలు దసరాను మహాసంబురంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో మొదలయ్యే సందడి నవరాత్రుల్లో దేవీపూజలతో పాటు తర్వాతి రోజు దసరా వరకు వేడుకలు జరుపుకుంటారు. దసరా రోజు ఆయుధపూజ, పొలిమెర దాటడం, జమ్మిచెట్టు పూజ, పాలపిట్ట దర్శనం చేసుకునే ఆనవాయితీ అనాది నుంచి వస్తోంది.

మూడు గుణాలకు నిలయం..

సత్యం, శివం, సౌందర్యం మూడు గుణాలకు నిలయం తెలంగాణ రాష్ట్రం. అందమైన, అరుదైన పలుకుబడులకు, జీవనశైలులకు నెలవైన ఈ రాష్ట్రంలోని జనపదాలు అపురూపమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలు, ప్రతి నిత్యం పండుగ జరుపుకునే 'నిత్య కల్యాణం.. పచ్చతోరణం వాతావరణం ప్రతీ పల్లెలోని ఆవిష్కృతమవుతుంది. ప్రతీ ఏడాది జరుపుకునే ప్రధాన పండుగల్లో బతుకమ్మ, దసరా ప్రధానమైనవి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ తొమ్మిది రోజు లు ఎటు చూసినా పండుగ వాతావరణమే పూలబతుకమ్మ సందడి ఓ వైపు.. అమ్మవారి అలంకరణలు మరోవైపు, మహాలయ అమావాస్యతో మొదలయ్యే సంబరాలు నవరాత్రుల్లో దేవీ పూజలతో విజయ దశమి వరకు కోలాహలంగా కొనసాగుతాయి. దసర పర్వదినాన ఆయుధపూజ, పొలిమేర దాటడం, జమ్మిచెట్టు పూజ, పాలపిట్ట దర్శనం ప్రధాన ఆచారాలుగా కన్పిస్తాయి.

పాండవులు అరణ్యవాసం..

పాండవులు అరణ్యవాసం ముగించుకుని అజ్ఞాతవాసానికి వెళ్తూ జమ్మిచెట్టు కొమ్మల మధ్య తమ ఆయుధాలను దాచి వెళ్లారని పురాణాలు చెబుతున్నాయి. వనవాసం నుంచి తిరిగి వచ్చిన తర్వాత అర్జునుడు జమ్మిచెట్టుపై దాచిన ఆయుధాలను తీసి పూజించి, ఉత్తర గోగ్రహణ యుద్ధం చేసాడని.. ఆ యుద్ధలో శత్రువులను జయించి, విజయం పొందాడని చెబుతారు. ఆయుధాలకు రక్షణ కల్పించిన జమ్మిచెట్టును అప్పటి నుంచి పవిత్రంగా భావిస్తున్నారు. దశమి రోజున ప్రారంభించిన ఏ కార్యంలోనైనా విజయం సాధిస్తామని నమ్మకం. అందుకు గుర్తుగానే విజయదశమి రోజున దశమి వేడుకలు నిర్వహించిన అనంతరం జమ్మిచెట్టు వద్దకు చేరుకుని ఆకులను తెంపుకుంటారు. జమ్మిచెట్టుని శమి వృక్షమని కూడా పిలుస్తారు. ప్రజలు తమ కోర్కెలను, ఆశలను ఒక కాగితంపై రాసి జమ్మిచెట్టుకు కట్టి శనిగపప్పు, బెల్లంతో తయారు చేసినా పూర్ణాన్ని ప్రసాదంగా సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. జమ్మి ఆకులను బంగారంగా స్వీకరించి పెద్దలకు పెట్టి వారి ఆశీర్వాదం తీసుకుంటారు.



మహబూబాబాద్ గుమ్మడూరులోని ఖాళీస్థలంలో రావణవధ, దసరా వేడుకల కోసం మునిసిపల్ అధికారులు చేసిన ఏర్పాట్లు

ఆయుధపూజ..

దసరా పండుగ రోజు నిర్వహించే ఆయుధపూజ చాలా విశిష్టమైనది, ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడిన వారు అస్త్రపూజ చేస్తారు. తమవృత్తికి సంబంధించిన సామగ్రిని, ముఖ్యమైన పరికరాలను అమ్మవారి ఎదుట ఉంచి ఆయుధపూజ నిర్వహిస్తారు.

పాలపిట్ట దర్శనం..

దసరా పండుగ రోజు వేడుకలు నిర్వహించిన అనంతరం పాలపిట్టను చూస్తారు. పాలపిట్టను చూడడానికి గల ప్రత్యేకత ఏమిటంటే పాండవులు అరణ్య, అజ్ఞాతవాసాలను ముగించుకుని రాజ్యానికి తిరిగి వస్తుండగా ఈ పాలపిట్ట కనబడిందని అప్పట్నుంచి వారికి విజయాలు కలిగాయని నమ్ముతారు. అందుకే విజయదశమి రోజున తప్పనిసరిగా పాలపిట్టను చూడడం ఆనవాయితీగా వస్తోంది. పాలపిట్ట శుభాలకు, విజయాలకు చిహ్నం. విజయదశమి రోజున ఈ పాలపిట్టను చూడడం ఎంతో అదృష్టంగా, శుభసూచికంగా ప్రజలు భావిస్తారు.

జిల్లా వ్యాప్తంగా రావణవధకు ఏర్పాట్లు..

దసరా పర్వదినోత్సవం రోజున నిర్వహించనున్న రావణవధ దహన కార్యక్రమానికి జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్ కేంద్రం, మండల కేంద్రాలు, గ్రామాల్లో గురువారం ఏర్పాట్లు పూర్తి చేశారు. మహబూబాబాద్ పట్టణం హనుమంతునిగడ్డ ప్రాంతంలోని ఖాళీ స్థలంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దసరా ఉత్సవాల నిర్వహణకు మునిసిపల్ పాలకమండలి, అధికారులు వేదికను సిద్ధం చేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు నగదు పారితోషికం అందించనున్నారు. నృత్యపోటీల్లో పాల్గొనే వారు దాసరి ప్రసాద్ సెల్ నెంబర్ : 83412 01119ను సంప్రదించవచ్చు.



అధిక డబ్బుల ఆశచూపి మోసం

చైన్ సిస్టమ్ పేరిట దగా చేస్తున్న ముఠా అరెస్టు

నగదుతోపాటు, బంగారం స్వాధీనం

వివరాలు వెల్లడించిన వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ క్రైం, అక్టోబర్ 1 (ఆంధ్రజ్యోతి): అధిక డబ్బులు ఆశచూపి కోట్లు కొల్లగొట్టిన ముఠా సభ్యులను టాస్క్‌ఫోర్స్, పాలకుర్తి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. అలాగే నిందితుల నుంచి రూ.5 లక్షల 29 వేల నగదుతో పాటు 684.5 గ్రాముల బంగారు నాణాలు, 150 గ్రాముల బంగారు ఆభరణాలు, కారు, ల్యాప్‌టాప్, భూపత్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో సీపీ వివరాలు వెల్లడించారు.

జనగామ జిల్లా పాలకుర్తిలోనివాసం ఉంటున్న సూర్యాపేట జిల్లాకు చెందిన తెప్పాలి సైదులు (55), ఆంధ్రప్రదేశ్ నందిగామకు చెందిన మనబోతుల రామకృష్ణ, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌కు చెందిన పొడిల సురేశ్‌కుమార్, హుజూర్‌నగర్‌కు చెందిన పొడిల శ్రీధర్ ముఠాగా ఏర్పడి 2023లో సైదులు భార్య నారాయణమ్మ పేరుమీద హెబ్సిబా అనే ఓ సంస్థను స్థాపించారు. అనంతరం 2024లో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అధిక లాభాల ఆశచూపి చిట్టీల వ్యాపారం ప్రారంభించారు. చిట్టీలో చేరే సభ్యులు రూ.6వేలు చెల్లిస్తే రూ.4వేలు తన దగ్గర డిపాజిట్ చేసుకొని రూ.2వేల విలువ చేసే బహుమతులు ఇస్తానంటూ నమ్మించి రూ.300 విలువైన వస్తువులను అందజేసేవారు. ఈ మేరకు చిట్టీలో చేరిన సభ్యుడికి 20నెలల పాటు నెలకు వెయ్యి చొప్పున అందజేసేవారు. అంతేకాక ప్రధాన నిందితుడు మిగతా నిందితులతో కలిసి గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని సుమారు 28,493 సభ్యత్వాలను నమోదు చేయించాడు. సభ్యుల నుంచి రూ.4వేల చొప్పున రూ.11కోట్ల 39 లక్షలను వసూలు చేశాడు. ఇదే కాకుండా రూ.2వేల విలువైన బహుమతులు అని చెప్పి కేవలంరూ.300 విలువైన బహుమతులు ఇవ్వడం ద్వారా రూ.4 కోట్ల 84 లక్షలు మోసం చేసినట్లుగా గుర్తించామన్నారు.

కాగా, వీటికి సంబంధించిన మోసాలపై బాధితులు ప్రధాన నిందితుడు సైదులపై గతంలో మెదక్, సూర్యాపేట, జిల్లాలతో పాటు ఇల్లందు, ఎల్‌బీ నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 10 కిపైగా చీటింగ్ కేసులు నమోదైనట్లు సీపీ వెల్లడించారు. దీంతో ప్రజలను మోసం చేసి 17 బ్యాంకుల్లో జమచేసిన రూ.5కోట్ల 48 లక్షల64 వేలకు సంబంధించిన లావాదేవీ ఖాతాలను నిలిపివేశామన్నారు. వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట, టాస్క్‌ఫోర్స్ ఏసీపీలు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్



మొదటి, రెండో విడత ఎన్నికలు జరిగే మండలాలు ఇవే..



సమావేశంలో మాట్లాడుతున్న అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగే మొదటి, రెండో విడత మండలాల వివరాలను కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం ప్రకటించారు. మొదటి విడత ఎన్నికల కోసం ఈనెల 10న నామినేషన్ల స్వీకరణ, 23న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బయ్యారం, చిన్నగూడూరు, దంతాలపల్లి, గార్ల, గూడూరు, మహబూబాబాద్, నర్సింహులపేట, పెద్దవంగర, తొర్రూరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రెండో విడత స్థానిక పోరు కోసం ఈ నెల 13 నుంచి నామినేషన్‌లు స్వీకరణ, 27న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు డోర్నకల్, గంగారం, ఇనుగుర్తి, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మరిపెడ, నెల్లికుదురు, సీరోలు మండలాల్లో పోలింగ్ ఉంటుందని తెలిపారు.

నేడు కేసముద్రం పోలీస్ సర్కిల్ ప్రారంభం

- ఇనుగుర్తి పోలీస్‌స్టేషనూ షురూ

కేసముద్రం/ఇనుగుర్తి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేసముద్రం పోలీస్ సర్కిల్, ఇనుగుర్తి పోలీస్‌స్టేషన్‌ను గురువారం ప్రారంభించనున్నట్లు పోలీసు అధికారులు బుధవారం తెలిపారు. కేసముద్రం పోలీస్‌స్టేషన్ లోనే సీఐ ఛాంబర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీసీఆర్‌బీ, ఎస్‌బీ విభాగంలో సీఐగా పనిచేస్తున్న సత్యనారాయణను కేసముద్రం సీఐగా నియమించినట్లు తెలిసింది. ఇనుగుర్తిలో సొసైటీ ఎరువుల విక్రయ కేంద్రం సమీపంలోని ప్రైవేటు భవనంలో నూతన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్నారు. ఈ పోలీస్‌స్టేషన్‌కు ఇన్‌చార్జి ఎస్ఐగా కేసముద్రం ఎస్ఐ-2 జి.కరుణాకర్‌ను కేటాయించినట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు.



కేసముద్రం సీఐ కార్యాలయం ఏర్పాటు చేయబోతున్న పోలీస్‌స్టేషన్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్

తొర్రూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని విద్యను అభ్యసించినట్లయితే మంచి ఫలితాలు పొందవచ్చని తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్ అన్నారు. మంగళవారం రాత్రి తొర్రూరులోని వందేమాతరం ఫౌండేషన్‌లో పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాస్థాయి ప్రతిభా పురస్కార్ అవార్డుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పద్మశాలి విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఫలితాలు సాధించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన జరిగిందని, వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చి ఐఐటీ, ఎన్ఐటీ, మెడికల్ కళాశాల, నూతనంగా ఉద్యోగాలు సాధించిన పద్మశాలి విద్యార్థులను శాలువా, మెమెంటోతో సత్కరించి నగదు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో కేయూ మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, డాక్టర్ చందా మల్లయ్య, కూరపాటి రమేశ్, రాజు, వెంకన్న, బి.శ్రీనివాస్, రవీంద్రకుమార్, సోమయ్య, ఈశ్వర్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్ వెంకటేష్

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో జరగబోయే జడ్పీటీసీ, ఎపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను బరిలో నిలిపేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి న కాంగ్రెస్ ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. సమావేశంలో యాప సీతయ్య, క్యాచువల్ శ్యాంసుందర్‌శర్మ, నాయిని ధర్మారెడ్డి, చీకటి మహేష్‌గౌడ్, గడ్డం అశోక్, మధన్, వెంకన్న, నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మోదిన్‌నాయక్, తుంపిళ్ల శ్రీను, సింగారపు సతీష్, సందీప్, పద్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వల్లభు వెంకటేశ్వర్లు



వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గురువారం దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ పమ్మి సనాతనాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిలుగా స్థానిక శాసన సభ్యుడు భూక్య మురళీనాయక్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. పతంజలి ప్రాణయోగా ఆరోగ్యసేవా కేంద్రంలో ఆర్యసమాజ మందిరంలో ఆధ్వర్యంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని లోక కల్యాణార్థం యజ్ఞము నిర్వహిస్తున్నట్లు ఆర్యసమాజ ట్రస్టు అధ్యక్షుడు నారాయణ ప్రకాష్‌లోయా బుధవారం తెలిపారు.

కొత్త కూరగాయల మార్కెట్ ఎదుట వ్యాపారుల ఆందోళన



కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఆందోళన చేస్తున్న వ్యాపారస్తులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ఎదుట వ్యాపారస్తులు బుధవారం రాత్రి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చీకటి తిరుమలేష్, కుమార్‌లు మాట్లాడుతూ గత పది రోజుల క్రితం మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్ పాత కూరగాయల మార్కెట్‌లో డ్రా పద్ధతిన ఒక్కొక్కరికీ గదులను కేటాయించారని చెప్పారు. ఈ నెల 2వ తేదీన ఇటీవల కొత్తగా నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను స్థానిక ఎమ్మెల్యే ప్రారంభిస్తారని కమిషనర్ తమకు చెప్పారని తెలిపారు. ప్రస్తుతం కమిషనర్ రాజేశ్వర్ కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఒప్పుకోవడంలేదని, దీంతో కూరగాయల మార్కెట్ ప్రారంభాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలపడంతో ఆగ్రహించిన వ్యాపారస్తులు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న టౌన్ పోలీసులు వ్యాపారస్తుల వద్దకు చేరుకొని వారితో మాట్లాడి మునిసిపల్ కమిషనర్‌ను పిలిపిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల కార్యాలయంలో మాట్లాడుతున్న సంకా బద్రినారాయణ

పెన్షనర్ల బెనిఫిట్స్ మంజూరు చేయాలి

- విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బద్రినారాయణ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం తక్షణమే పెన్షనర్ల బెనిఫిట్స్ మంజూరు చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ సంకా బద్రినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో బుధవారం 2024 మార్చిలో పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బెనిఫిట్స్ త్వరలో చెల్లించాలని, లేనియెడల హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సోమ గోవర్ధన్, బాణాల గోవర్ధన్, గుడె చంద్రమౌళి, శ్రీరాం రమేష్‌బాబు, విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మైస నాగయ్య, సోమయ్య, వెంకటరెడ్డి, మహేందర్, మోహన్‌రావు, రఘుపతి పాల్గొన్నారు

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

మరిపెడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : దేవీ శరన్నవరాత్రుల ఉత్సావాలలో భాగంగా మంగళవారం రాత్రి మరిపెడ పట్టణానికి చెందిన భక్తులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు ప్రసాద్‌శర్మ అమ్మవారికి దూపదీప నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దుర్గామాత బుధవారం మహిషాసురవర్ధినీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాసబత్తిని సతీశ్ కుటుంబ సభ్యులు పూజలు జరిపి మొక్కులు సమర్పించుకున్నారు.

మండల స్థాయి కబడ్డీ పోటీలు



కబడ్డీ విజేతలకు బహుమతిని అందజేస్తున్న గణేష్

ఇనుగుర్తి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : రాముతండా గ్రామపంచాయతీ పరిధి పన్యతండాలో దసరా పండుగను పురస్కరించుకొని మండల స్థాయి కబడ్డీ పోటీలను సేవాలాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బుధవారం కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి గాడుదుల గణేష్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ధరావత్ నరేష్, భూక్య సురేష్ పాల్గొన్నారు.

అమ్మవారి హారం వేలం నగదు అందజేత



ఆర్యవైశ్య భవన్‌లో నగదును అందజేస్తున్న రామడుగు ధర్మాచారి

కేసముద్రం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహిస్తున్న దేవీనవరాత్రి ఉత్సవాల్లో గత ఏడాది దుర్గాదేవి హారాన్ని కేసముద్రం విలేజికి చెందిన రామడుగు ధర్మాచారి రూ.70,116లకు దక్కించుకున్నాడు. ఈ నగదును బుధవారం నిర్వహణ కమిటీకి ఆయన అందజేశారు. శ్రీరాం చంద్రన్‌కుమార్, చిల్లంచెర్ల సతీష్, చీదరి ఆనంద్, బాణాల నాగరాజు, కదిరె శ్రీనివాస్, రాపోలు శ్రీనివాస్, రాపాక కుమారస్వామి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంలో నాలుగు గొర్రెలు మృతి



గూడూరులో మృతి చెందిన గొర్రెలు

పాలకుర్తి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : గూడూరు గ్రామరైతు బెల్లి శ్రీను చెందిన నాలుగు గొర్రెలు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో బుధవారం మృతి చెందాయి. బాధిత రైతు శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారిగా వ్యవసాయ క్షేత్రాల్లో గొర్రెలను మేపుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తీగకు గొర్రెలు తగలడంతో అక్కడికక్కడే నాలుగు గొర్రెలుమృతి చెందినట్లు బాధిత రైతు శ్రీను తెలిపారు. సుమారు రూ.60 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

అన్నదానం మహాదానం : ఎస్సై



అన్నదానం ప్రారంభిస్తున్న ఎస్సై సతీష్

కురవి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : అన్నదానం మహాదానమని కురవి ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు. కురవిలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.శ్రీనివాస్, డాక్టర్ ఆర్.శ్రీనివాస్, చిన్నం గణేష్, సంగెం నాగరాజు పాల్గొన్నారు.

- కురవి శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, వెంపటి శ్రీను, చక్రునాయక్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి వేడుకలను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న రామ్మూర్తి

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) 28వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఈనెల 2వ తేదీన నిర్వహించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లోని గుండ్లకుంట కాలనీలో బుధవారం సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూళన కోసం కేవీపీఎస్ పని చేస్తుందన్నారు. సంఘం నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో మచ్చ వెంకన్న, రాంబాబు, రామ్మూర్తి, హరి పాల్గొన్నారు.



తొర్రూరులో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

రావణవధకు ఏర్పాట్ల పరిశీలన

తొర్రూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : దసరా పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తొర్రూరులో నిర్వహించనున్న రావణవధ ఏర్పాట్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు పెదగాని సోమయ్య మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలకు దసరా పర్వదిన సందర్భంగా చెడుపై మంచి విజయాన్ని సాధించే సంకేతాన్ని వెలుగులోకి తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సహకారంతో రావణవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రావణవధ తిలకించి అనంతరం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలు తిలకించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమ రాజశేఖర్, బాపురెడ్డి, విజయ్‌పాల్ రెడ్డి, దరావత్ సోమన్న, కిషన్ యాదవ్, దొంగరి రేవతి శంకర్, సురేశ్, కృపాకర్ రాజు,మహేశ్, రాంమోహన్‌రెడ్డి, జలీల్, కమిషనర్ శ్యామ్ సుందర్, ఎస్సై ఉపేందర్ ఉన్నారు.

అనాథగా మారిన మానసకు రఘు చేయూత

కురవి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : గత సంవత్సరం తల్లిచనిపోయి అనాథగా మారిన చిన్నారి మానసకు ఇన్‌స్టాగ్రామ్ రఘు చేయూతనందించారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దాతల సాయంతో రూ.73 వేలు సేకరించి బాలిక మానస పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు.

ఈ బాండ్‌లను కురవి ఎస్సై గండ్రాతి సతీష్ చేతుల మీదుగా చిన్నారి మానసకు బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. చిన్నారి మానసకు అండగా నిలిచి, ఆసరగా గంగరబోయిన రఘును అభినందించారు. ఈ కార్యక్రమంలో వినోద్‌కుమార్, సీహెచ్.శ్రీకాంత్, గుమ్మళ్ల ప్రసాద్, బండారి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పొగుళ్లపల్లి హైస్కూల్లో సమావేశమైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొత్తగూడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొగుళ్లపల్లి జడ్పీహైస్కూల్లో బుధవారం 2006-2007 పదో తరగతి పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి మిత్రులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడారు. చాలాకాలం తర్వాత ఒకేచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అప్పటి ఉపాధ్యాయులైన ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రవీందర్, మదన్, సురేందర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్, భూక్య పూల్‌సింగ్, దేవేందర్, రాజేందర్, శంకర్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు టీషర్టుల అందజేత



టీషర్ట్స్ అందజేస్తున్న ఏడీఈ మచ్చ ఐలయ్య

కేసముద్రం, అక్టోబరు1 (ఆంధ్రజ్యోతి) : ధన్నసరి సబ్‌స్టేషన్ వద్ద బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి సబ్‌స్టేషన్‌లలో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులకు ఏడీఈ మచ్చ ఐలయ్య ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని టీషర్టులను అందజేశారు. కార్యక్రమంలో ఏఈ కుదురుపాక రాజు, విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



WANTED

★ Medical Shop Boys(Exp), Lab-Techinicians (Exp) Dialasis Technicians (Exp) System Operators (Exp) in Hospital / Insurances Cont: Guardian Hospital Wgl. 2 to 3pm.

AJW-574

HOUSE FOR SALE

★ HNK Opp : KUC Police Station, రుద్రమదేవి కాలనీ, రోడ్ నెం.8, తూర్పు 3/2 BHK Ready to Move, మూడు ఇండిపెండెంట్ ఇండ్లు, 160 Sqy, Rs.68 Lakhs కి అమ్మబడును. సంప్రదించండి: 9118706786, 8074260608.

AJW-243072

WANTED

★ Wanted English (Primary) Social-Studies(H.S) Teachers for Chaitanya Model High School Parkal. Part Time/Full Time.Cell.No: 7337069698

AJW-243191

BUSINESS OFFER

★ Pharma Franchisee, Qly:- Inter Above, Low Investment, High Profits, Headquaters :- WGL, HNK, PARKAL, Narasampet, MHBD, JGN, TRR, MULUGU. Cell.No:- 9849571995

AJW-6652

LAND REQUIRED

★ భూమి కావలెను 10 నుండి 50 ఎకరాల వరకు నీటి సౌకర్యం కలిగిన వ్యవసాయ భూమి లీజుకు కావలెను. సంప్రదించండి: 9440522536, 7013226716

AJW-243433

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9949638376
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9949638376
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌సారథి

- సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లో బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 25 ఎంపీటీసీ, 50 సర్పంచ్, 6 జడ్పీటీసీ, 150 వార్డుమెంబర్ల స్థానాలకు పోటీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజా, ఉద్యోగ, కార్మిక, రైతాంగ, విద్యార్థుల సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల కోసం ఉద్యమించే పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు కట్టబోయిన శ్రీనివాస్, అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, పెరుగు కుమార్, పాండురంగాచారి, చింతకుంట్ల వెంకన్న వరిపెల్లి వెంకన్న, రాజన్న, నాగేశ్వర్‌రావు, తండ సందీప్, చొప్పరి శేఖర్, శ్రీనివాస్, బాలకృష్ణ, రమేష్, రవీందర్, రవి, నారాయణ, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మొక్కజొన్న క్వింటాకు రూ. 3 వేలు మద్దతు ధర ప్రకటించాలి

- అఖిల భారత ఐక్యరైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రన్న

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మొక్కజొన్న క్వింటాకు రూ.3వేలు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని అఖిల భారత ఐక్యరైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రన్న డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాసంగి ధాన్యంకు బోనస్ వెంటనే చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆవుల కట్టయ్య, యాకయ్య, వెంకటయ్య, కేశవులు పాల్గొన్నారు.

గెలుపు కోసం కృషి చేయాలి

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి
- బీఆర్ఎస్ అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి
- ములుగు జిల్లా అభివృద్ధి దిశగా పయనిస్తోంది
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఏటూరునాగారం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం ఏటూరునాగారం మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సంఘం ఇచ్చిన రిజర్వేషన్లపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరాధార నిందలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారని సీతక్క మండిపడ్డారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఏటూరునాగారం మండలానికి బస్సు డిపో, సెంట్రల్ లైటింగ్, అగ్నిమాపక భవనం మంజూరు చేశామని, గ్రామ గ్రామాన సీసీ రోడ్లు, ముస్లిం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కోసం వేల కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. మేడారం అభివృద్ధికి రూ.150 కోట్లు, కొండాయి బ్రిడ్జికి రూ.16 కోట్లు మంజూరు చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు, 50వేలకు పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత బస్సు సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు అమలు చేస్తునట్లు తెలిపారు. ఇటీవల డీఎస్పీగా నియమితులైన ఏటూరునాగారానికి చెందిన ప్రవీణ్ కుమార్‌ను మంత్రి అభినందించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ జిల్లా అభివృద్ధి దిశగా పరుగెత్తుతోందని సీతక్క స్పష్టం చేశారు. ధనిక రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. గత ప్రభుత్వం హామీలు ప్రజలకు ఇప్పటికీ బాకీ పడిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నఎల్లయ్యతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, యువజన, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సదా మీ సేవలో

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!



ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్దంగా ఉంటారు.

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్ ఖమ్మం

మహబూబాబాద్ (ఏ.సీ.ఓ) 9985432327
మహబూబాబాద్ (ఎస్.ఆర్) 9491825628
తొర్రూర్. (ఎస్.ఆర్) 8500585626
డిప్యూటి సర్క్యులేషన్ మేనేజర్, ఖమ్మం 9985411350